## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: అదనపు కలెక్టర్ డి. వేణు



పెద్దపల్లి జిల్లా నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. వేణు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల ఫిర్యాదులు, అభ్యర్థనలను పరిశీలించి స్వీకరించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని అధికారులు పేర్కొనగా, కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

## బుగ్గారంలో గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు



ధర్మపురి నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): బుగ్గారం మండలంలోని గోపులా పూర్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం నందు ఎ1.సురజ్ కుమార్ (18) సంవత్సరాలు బీహార్ రాష్ట్రం,ఎ2.రాహుల్ కుమార్(22) బీహార్ రాష్ట్ర 8482203 అనే ఇద్దరు యువకులు గంజాయి తాగుతూ పోలీసు లకు పట్టుబడ్డారు.ఈ ఇద్దరు వ్యక్తుల నుంచి 60 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని,ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ బుగ్గారం మండలంలో గంజాయి తాగిన,విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అందరికీ ఆదర్శం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేటటౌన్ నవంబర్ 24(వుదయం ప్రతినిధి) సర్దార్ వల్లభాయ్ పటేల్ అందరికీ ఆదర్శమని పాలమూరు ఎంపీడీకే అరుణ, నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి ముగింపు వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు భారం భావి దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషి అని ప్రతి ఒక్క విద్యార్థి అలా తయారు కావాలని వారు కోరారు. నేడు హైదరాబాద్ తెలంగాణలో ఉంది అంటే ఇందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎన్నో పోరాటాలు చేశారని ఆయన చేసిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. ఆయన జీవిత చరిత్రను చదువుకోవడం ప్రతి ఒక్క విద్యార్థుల లక్ష్యమని వారు గుర్తు చేశారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు పరిమాణం 9 క్వింటాళ్లకు పెంచాలి-

### దిగుబడి లేక నష్టపోతున్నాం: కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు రైతుల విజ్ఞప్తి



హుస్నాబాద్ (వుదయం) నవంబర్ 24పత్తి దిగుబడి గణనీయంగా తగ్గడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని, కాబట్టి పత్తి కొనుగోలు పరిమాణాన్ని ఎకరాకు 7 క్వింటాళ్ల నుండి 9 క్వింటాళ్లకు పెంచేలా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గ పత్తి రైతులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారిని అభ్యర్థించారు.శనివారం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చిన కేంద్రంలో మంత్రిని పత్తి రైతులు కలిసి, ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు, సాగుతాయి నీటి సమస్యలు, మార్కెట్ అస్థిరతల కారణంగా ఈ ఏడాది పత్తి దిగుబడి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం సీసీఐ ఎకరాకు కేవలం 7 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయడానికి నిర్ణయించడం వల్ల తాము తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతుల సంక్షేమం దృష్ట్యా చొరవ తీసుకుని, కొనుగోలు పరిమాణాన్ని పెంచేలా సీసీఐ అధికారులతో మాట్లాడాలని కోరారు.రైతుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, ఈ అంశాన్ని సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.'సంజయన్నా... దేవుడిచ్చిన అన్నవు నువ్వు'మరోవైపు, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి పంట నష్టపోయి కన్నీరు మున్నీరైన రైతు తారవ్వ సైతం బండి సంజయ్ ను కలవడం ఈ సందర్భంగా భావోద్వేగానికి లోను చేసింది. వడ్లు కొట్టుకుపోయిన రోజున సాగుతూ ఉన్న తారవ్వకు ఢిల్లీ నుండే ఫోన్ చేసి, ధైర్యం చెప్పి, తక్షణ సాయంగా రూ.50 వేలు పంపిస్తున్నట్లు మంత్రి భరోసా ఇచ్చారు.మరుసటి రోజే బీజేపీ నాయకుల ద్వారా ఆ సాయం రైతుకు చేరింది. ఈ నేపథ్యంలో మంత్రిని కలిసిన తారవ్వ, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్వేగానికి లోనయ్యారు."సంజయన్నా... దేవుడిచ్చిన అన్నవు నువ్వు. మీ సాయం నా జన్మలో మర్చిపోలేను.పుట్టెడు దుఃఖంలో ఉన్న నన్ను ఆదుకున్నావు. నువ్వు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలి" అని కన్నీళ్లతో ఆశీర్వదించారు.

## స్విమ్మర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పల్లపోతు ప్రసాదరావు, రాజ్యలక్ష్మి దంపతుల పెళ్లి రోజు వేడుకలు



మధిర, నవంబర్ 24, (వుదయం ప్రతినిధి)మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు పెళ్లి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మధిర చెరువు ఘాటు వద్ద వేడుకలు వైభవంగాజరిగాయి.ఈ కార్యక్రమంలో జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ వీరి ఇరువురి అన్యోన్య దాంపత్యం చాలా గొప్పదని పరస్పర సహకారంతో ప్రసాదరావు సేవారంగంలో అడుగుపెట్టి మహోన్నత సేవలు అందిస్తున్నారని కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలగాని ప్రసాదు,ఊటుకూరి భాస్కరరావు,తిరుపతి రెడ్డి, పి నరసింహారావు,వంగవీటి రాజశేఖర్ రావూరి రాము తదితరులు మాట్లాడుతూ ప్రసాదరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి మేడం యొక్క పూర్తి సహాయ సహకారాలతో ముందుకు వెళ్లి ఇంకా ఉన్నతమైన అత్యున్నత సమాజసేవ కార్యక్రమాలు చేపట్టాలని, పలు దైవ కార్యక్రమాల్లో పలు స్వచ్ఛంద సేవా సంస్థల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ అలాగే కుటుంబ పరంగా సాధారణమైనప్పటికీ కింద స్థాయి నుండి ఆర్థికంగా ఎదుగుతూ తల్లితండ్రులను గౌరవంగా చూసుకుంటూ తుమ్ములకు ఆసరాగా ఉంటూ కుటుంబ పరంగా అండగా ఉంటూ ఈ రకమైన సేవా కార్యక్రమాలు కొనసాగించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు.ప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు మదిర స్విమ్మర్స్ అసోసియేషన్ తరపున సన్మాన పత్రాన్ని చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలోజంగా శ్రీనివాసరెడ్డి, వెలివెల శ్రీధర్, చల్లా సత్యనారాయణ,కటికల సీతారాంరెడ్డి,గందూరి రాంబాబు, వేముల నవీన్, దాచేపల్లి మురళీకృష్ణ,కంచి పోగు ఆదాం, శీలం శ్రీనివాసరెడ్డి, షేక్ జానీ, కొల్లి నరసింహారావు, శాఖమూడి బ్రహ్మయ్య, మాచర్ల శ్రీనివాసరావు, సుకూర్, వందనపు శ్రీనివాసరావు, వై నాగేశ్వరరావు, వట్టే సైదులు, కొత్తూరు నరసింహారావు, దాచేపల్లి రాము, నంబూరు వేణు తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కాటుకు కూడా మందు లేకపోతే ఎట్లా?



హుస్నాబాద్ (వుదయం )నవంబర్ 24ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుక్క కాటుకు కూడా మందు అందుబాటులో లేని దుస్థితి నెలకొందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. "సర్కార్ ఆసుపత్రులకు వచ్చే వాళ్లంతా పేద, మధ్య తరగతి ప్రజలే. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ట్రీట్ మెంట్ చేసుకోలేని వాళ్లే. సూది మందుతోపాటు కనీస సౌకర్యాల్లేక పోతే పేదల పరిస్థితి ఏంది? చావాల్సిందేనా?'' అని ప్రశ్నించారు. ఇకపై ఇక్కడికి వచ్చే రోగులెవరూ ట్రీట్ మెంట్ కోసం బయటకు వెళ్లే దుస్థితి రానీయొద్దని, అందుకోసం తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన పరికరాలను, సాయాన్ని అందించేందుకు ముందుకొచ్చినట్లు తెలిపారు. "ఇకపై ఒక్క పేషెంట్ కూడా ట్రీట్ మెంట్ కోసం బయటకు వెళ్లే పరిస్థితి రానీయొద్దు. ఈ ఆసుపత్రికి ఇంకా ఏమేం కావాలో చెప్పండి. అన్ని సౌకర్యాలను సమకూరుస్తా. ఈ ఆసుపత్రికి వచ్చే వాళ్లంతా పేదలు, మధ్య తరగతి వాళ్లే. ఆర్థికంగా లేని వాళ్లే. అట్లాంటి వాళ్లను టెస్టు ల్లేవనో, సూది మందు లేదనో ప్రైవేట్ ఆసుపత్రికి పంపి వారిపై భారం మోపొద్దు. పేదలకు సేవ చేయడం మహా భాగ్యం. మానవ సేవే మాధవ సేవ అని గుర్తుంచుకుని సేవలందించండి.''అని కోరారు. ఈ రోజు కేంద్ర మంత్రి బండి సంజయ్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఎన్ఎండీసీ సంస్థ సహకారంతో సీఎస్సార్ నిధులతో దాదాపు రూ.కోటి విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను జమ్మికుంట ఆసుపత్రికి అందజేశారు. ఇందులో ఈసీజీ మిషన్లు, అల్ట్రాసౌండ్ మిషన్, ఈఎన్టీ సర్జికల్ మైక్రోస్కోప్, మల్టిపుల్ మానిటర్స్ మార్చురీ కేబినెట్ సహా మొత్తం 15 రకాల వైద్య పరికరాలను (మెడికల్ ఎక్విప్ మెంట్స్) ఉన్నాయి. ఆ సేవలను ఈరోజు బండి సంజయ్ ప్రారంభించారు. ఆయా పరికరాల ద్వారా అందించే సేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఫోటోలు దిగారు. అనంతరం రోగులను కలిసి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లతో సమావేశమై ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే.. విద్య, వైద్య రంగాలకు సంబంధించి పేదలకు పూర్తిస్థాయిలో సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ దురదృష్టవశాత్తు...ఇయాళ ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది.ఇక్కడికి వచ్చే రోగులకు సూదుల్లేవు, మందుల్లేవు, టెస్టులు చేయడానికి పరికరాల్లేవు. ఇయాళే వార్తలు చూసిన. కుక్క కాటుకు మందు కూడా లేదని వార్తలొస్తున్నాయి. అట్లయితే పేదల పరిస్థితి ఏంది? చనిపోవాల్సిందేనా?''అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వాళ్లంతా పేదలు, మధ్య తరగతి ప్రజలే. లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకోలేరనే సంగతిని గుర్తుంచుకోవాలి. వాళ్లకు సరైన వైద్యం అందించాల్సిన బాధ్యత ఇక్కడి డాక్టర్లు, సిబ్బందిపై ఉంది. కేంద్ర నిధులతోనే దాదాపు సర్కార్ ఆసుపత్రులన్నీ నడుస్తున్నాయి. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా పెద్ద ఎత్తున వస్తున్న నిధులు వస్తున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో నిధులు ఇవ్వకపోవడంవల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులకు, సూది, కాటన్, ఇతర చిన్న చిన్న మెడికల్ పరికరాల కొనుగోలు చేయలేక ఇబ్బందులు వస్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకునే నా పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ ఇబ్బందుల్లేకుండా NMDC సంస్థ సహకారంతో సీఎస్సార్ ఫండ్స్ తో ఈ మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రులకు అందించడం జరిగింది.గతంలో దాదాపు 3 కోట్ల రూపాయలకుపైగా నిధులను ఖర్చు చేసి ఎక్స్ రే మిషన్, సీటీ స్కాన్, అంబులెన్సులను కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి అందజేసిన. ఈరోజు వేములవాడతోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట సహా ప్రభుత్వ ఆసుపత్రుల్లో దాదాపు 4 కోట్ల రూపాయలకుపైగా సీఎస్సార్ నిధులను తీసుకొచ్చి మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందిస్తున్నా. వీటిని సద్వినియోగం చేసుకోవాలి. ఇకపై ఏ ఒక్క రోగి కూడా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే... చికిత్స తీసుకోకుండా వెళ్లడానికి వీల్లేకుండా చర్యలు తీసుకోవాలి. మానవ సేవే మాధవ సేవ. ప్రజలు డాక్టర్లను మాత్రమే ప్రత్యక్ష దైవంగా భావిస్తాం. అంతటి గొప్ప వృత్తిని దైవంగా భావించి పేదలకు సేవలందించాలని కోరుతున్నా.

## మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట రాజారాంపల్లిలో మహిళలకు చీరల పంపిణీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



ధర్మపురి నవంబర్ 24(వుదయం ప్రతినిధి):మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపు తామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, వయో వృద్ధుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవా రంఎండపెల్లి మండల కేంద్రంలోని రాజారాం పల్లి గ్రామంలో మంత్రి ఇందిరా మహిళా శక్తి చీరల పంపి ణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూమహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ, మండల సమాఖ్య బాధ్యు లు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పా టు,బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు.ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం,అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా అధికారులు సమన్వయం చేసుకుని పంపిణీ చేసి పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను,ఫోటో ను మొబైల్ యాప్ లో పొందుపర్చాలని ఆదేశించారు.తదనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్,డిఆర్డీవో రఘు వరన్,ఎమ్మార్వో అనిల్, ఎంపిడివో కృపాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ సమాఖ్య,మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు త్వరితం చేయాలి తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులివ్వాలి

### గౌరవెల్లి సహా పెండింగ్‌లో ఉన్న వాటిపై కేంద్ర కార్యదర్శితో మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ (వుదయం )నవంబర్ 24హుస్నాబాద్:తెలంగాణ రాష్ట్రంలోని పలు నీటిపారుదల ప్రాజెక్టులకు, ముఖ్యంగా గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతులను (Environmental Clearances) త్వరితగతిన మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శి తన్మయికుమార్‌తో మంత్రి సమావేశమయ్యారు.సెక్రెటరీ కోఆర్డినేషన్ డా.గౌరవ్ ఉప్పల్‌తో కలిసి ఆయన కార్యదర్శిని కలిశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించే అవకాశాలు మెరుగుపడతాయని, కాబట్టి అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి, వాటికి అవసరమైన కేంద్ర అనుమతుల స్థితిగతులపై ఇరువురూ చర్చించారు.న్యాయ సలహా తీసుకుంటాం.

ప్రాజెక్టుల అనుమతులపై కేంద్ర కార్యదర్శి తన్మయికుమార్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి వివరించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం మే 2025లో ఇచ్చిన 'వనశక్తి' తీర్పును ఇటీవల వెనక్కి తీసుకున్న నేపథ్యంలో, దీనిపై న్యాయసలహా తీసుకున్న అనంతరం అనుమతులు మంజూరు చేస్తామని తన్మయికుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ విదేశాల్లో ఉన్నందున, అనుమతుల విషయమై కార్యదర్శితో చర్చించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరను అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం

### నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు



ఖానాపురం, నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వము మహిళా సంఘాలకు అందజేస్తున్న చీరలను మహిళా సంఘాలతో పాటు మహిళా సంఘాల్లో లేని మహిళలకు కూడా ఇందిరా మహిళ శక్తి చీరను అందించడమే ప్రభుత్వ లక్ష్యం నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశయమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల మహిళలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారుగా 28253 మంది ఓటర్స్ ఉండగా 14,518 మంది మహిళలు 13,370 మంది పురుషులు ఉన్నట్లు ఆయన తెలుపుతూ, ప్రస్తుతం మహిళా సంఘాలలో మండల వ్యాప్తంగా 8768 మంది మహిళా సంఘాలలో ఉన్నారని తెలుపుతూ 60 సంవత్సరాలు పైబడిన వారు సుమారుగా 18 సంఘాలు ఏర్పడినట్లు తెలుపుతూ, ఇంకా మిగిలిన మహిళలకు కూడా వీరితో పాటే రెండో విడతలో ఇందిరా మహిళా శక్తి చీరలను ప్రభుత్వం అందిస్తుందని తెలుపుతూ, ప్రస్తుతం చీరలు అందని మహిళలు అధైర్యపడవద్దని 18 సంవత్సరాలకు పైబడిన ప్రతి మహిళకు చీరను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశయమని నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహిళలకు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణకు చెట్లను తొలగిస్తున్న ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి



హుస్నాబాద్ (వుదయం )నవంబర్ 24రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు మీదకి వచ్చిన చెట్లను తొలగింపు చర్యలు చేపడుతున్నట్టు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.సోమవారం, మండలంలోని పోతారం(ఎస్) మీర్జాపూర్ రోడ్డులో రోడ్డు మార్గానికి అడ్డుగా, ప్రమాదకరంగా పెరిగిన చెట్లను ట్రాక్టర్, పోలీస్ సిబ్బంది సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రోడ్డు పక్కన పెరిగిన చెట్లు గుబురుగా తయారై, ఎదురుగా వచ్చే వాహనాలు వాహనదారులకు కనిపించకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ ప్రమాదాల తీవ్రత అధికమైతే మృత్యువాత పడుతున్నారు. వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదు అన్నారు. ఆటోల్లో ప్రయాణికులను పరిమితికి మించి తరలించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్,కానిస్టేబులు సంపత్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు 5గురి పై కేసు నమోదు



ధర్మపురి నవంబర్ 24 ( వుదయం విలేకరి) :మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై జి.మహేష్ హెచ్చరించారు. సోమవారం ధర్మపురి పట్టణంలో వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 5 గురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన దారులు సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రణధీర్, సంజయ్ పాల్గొన్నారు.

## వర్షాలతో పంటలు నష్టపోకుండా రైతులకు అవగాహన కల్పించాలి

### కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులకు ఆదేశం



సిద్దిపేట, 24 నవంబర్ (వుదయం ప్రతినిధి) సోమవారం ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు పలు సూచనలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాలో నాలుగు రోజుల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, ఈ నేపథ్యంలో వర్షాల ప్రభావం వల్ల పంటలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని. కొనుగోలు కేంద్రాలకు చేరుతున్న ధాన్యం తడవకుండా ఉండేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా లేదో ప్రత్యేకంగా పరిశీలించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలో అతి త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా పలు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసే అవకాశం ఉన్నందున, ఏర్పాట్లను సంబంధిత అధికారులు ఇప్పటి నుంచే పూర్తి స్థాయిలో చేపట్టాలని కలెక్టర్ వెల్లడించారు. అంగన్వాడీ, గ్రామపంచాయితీ భవనాల నిర్మాణాల కోసం ఇప్పటికే కేటాయించిన స్థలాల్లో పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వెంటనే ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను కోరారు.

# పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలి

➢ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 24(వుదయం ప్రతినిధి): పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో అడబిడ్డలకు చీరలు సారే ఇవ్వడం అనవాయితి అని మహిళలు సంతోషంగా ఉంటే ఇల్లు సంతోషంగా ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలు ధైర్యంగా, ఆర్థికంగా ఎదగాలని ఇందిరా మహిళా శక్తి అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. మహిళలు ఆకాశంలో సగమని, పురుషులతో సమానంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మన్నిక నాణ్యత కలిగిన చీరెలు పంపిణీ చేస్తున్నామని సిరిసిల్లలో మహిళా సంఘాల సభ్యులు పరిశీలించి నీలి రంగులు చీరెలు ఎంపిక చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్రంలోని ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు.మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటే మహిళలకు భరోసా అని తెలిపారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు ద్వారా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లకు 6 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పకడ్బందీగా చీరెలు పంపిణీ చేస్తున్నామని ఆధార్, ఫోటో తీసుకుంటున్నామని వివరించారు. కష్టాలు శాశ్వతం కాదని, కన్నీళ్లు పెట్టుకోవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. మహిళలంటే శక్తి, యుక్తి ఉండాలని స్పష్టం చేశారు.మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్తు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, మీసేవ కేంద్రాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు వంటి అంటే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరున మంజూరు చేస్తున్నామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మూడున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మహిళల పేరున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన 6 కోట్ల రుణాన్ని వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ పథకం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమై పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నదే. ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కొత్తపల్లి గోరి, చిట్యాల, గణపురం, శాయంపేట మండలాలలో మహిళల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని వారికి నెలకు 70 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు అందించనున్నామని, రుణాలను. సద్వినియోగం చేసుకొని పాడి యూనిట్లు వంటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి ఆయిల్ తీసే పరిశ్రమ, అలాగే గాంధీనగర్లో 200 కోట్లతో హైదరాబాద్, వరంగల్ కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టామని ఇందుకోసం నెలకు ప్రభుత్వానికి 400 కోట్ల రూపాయలు భారం పడుతున్నట్టు తెలిపారు. సంవత్సరానికి 4 వేల కోట్లు భారం అయినప్పటికీ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలకు అత్యవసర సేవలకు అంబులెన్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల ఆశీస్సులు ఈ ప్రభుత్వానికి ఉండాలని ఆయన తెలిపారు. మండలంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు పంచాయతీరాజ్ శాఖ నుండి 52 కోట్ల రూపాయలు సీతక్క మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి మంచి పథకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి అన్ని జిల్లాల్లోని మహిళ సంఘాలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మహిళా శక్తి ద్వారా మహిళలు అభివృద్ధి సాధించాలని ఆయన స్పష్టం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ద్వారా పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళల పేరుతో క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు సోలార్, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నామని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా ఉంటుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం

♦ పది లక్షల గొంతులు ఏకమైవుదాం

♦ ఏఐసీఎఫ్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు



మంథని,నవంబర్ 24 (వుదయం ప్రతినిధి): దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం అని దానికోసం పది లక్షల గొంతులు ఏకమవ్వాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయరాజు కోరారు. సోమవారం మంథని పట్టణంలోని శ్రీపాదకాలని సీయోను చర్చిలో నిర్వాహకులు అంకరి కుమార్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం క్రైస్తవ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు మాట్లాడుతూ రాజు మాట్లాడుతూ 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హెూదాను బేషరతుగా కల్పించాలని అన్నారు. మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా రాజకీయాలలో దళిత క్రైస్తవ యువకులు చురుకుగా పాల్గొనాలని కోరారు. దళిత క్రైస్తవులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దళిత క్రైస్తవులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలుగా రాజ్యమే రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం ప్రపంచ చరిత్రలో మరెక్కడా లేదు, కేవలం ఇండియాలోనే ఈ విధంగా జరుగుతుందన్నారు. రాజ్యాంగం యస్.సి. లకు సమానంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని సూచిస్తుంది కానీ మతం ఆధారంగా యస్.సి. లకు హక్కులు అవకాశాలు తృణీకరించబడటం రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా దళిత క్రైస్తవులకు యస్.సి. హెూదా కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం, జస్టిస్ కే.జి. బాలకృష్ణన్ కమిటీ వేసి కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం క్రైస్తవుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని. దళిత క్రైస్తవులపై దాడులను కూడా నివారించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. సబ్ కా సాథ్ , సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే ప్రధాని నినాదం కేవలం మాటలకే పరిమితమయ్యిందన్నారు, దళిత క్రైస్తవులకు న్యాయం జరిగించుట ద్వారా మాత్రమే సమసమాజ వికాసం జరుగుతుందని కేంద్రం గుర్తించాలన్నారు. దళిత క్రైస్తవుల రాజ్యాంగపరమైన హక్కులు సాధించే వరకు పోరాటం ఆపేది లేదు, తెలంగాణ రాష్ట్రంలో పది లక్షల మంది దళిత క్రైస్తవ యువకులు తమ హక్కుల సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. దళిత క్రైస్తవులపై దాడులను అరికట్టాలి. కుల సర్టిఫికెట్ జారీ చేసే విషయంలో యస్.సి.లను క్రైస్తవులంటూ సర్టిఫికెట్ నిరాకరిస్తున్న రెవిన్యూ సిబ్బందిపై కఠినచర్యలు చేపట్టాలి ఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్, మిల్లర్ మూన్, అహరోన్, డేవిడ్ మార్క్, మేకల మల్లేశం, ఎలీషా, జాన్ పాల్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు 304 కోట్ల నిధులు

❖ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేలా కలెక్టర్ లు కృషి చేయాలి

❖ వడ్డీరహిత రుణాలపై వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కలెక్టర్లకు సంబంధిత అధికారులకు నిర్దేశం




సిద్దిపేట, నవంబర్ 24 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలోని మహిళా సంఘాలకు నవంబర్ 25 తేదీన (మంగళవారం) నుంచి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వడ్డీరహిత రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం వడ్డీరహిత రుణాల పంపిణీపై మంత్రి సీతక్క, సీనియర్ అధికారులు జ్యోతిబుద్ధ ప్రకాష్, సందీప్ కుమార్ సుల్తానియా తదితరులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మహిళల కోసం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతం అయిందని, ఈ చీరల నాణ్యత, రంగు పై మహిళలు సంతృప్తిని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఇంతలా విజయవంతం చేసిన జిల్లాల కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా అభినందించారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని శాసనసభ నియోజకవర్గాలలో మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టనుందని. ఇందుకు సంబంధించిన రూ 304 కోట్ల నిధులను కూడా విడుదల చేయడం జరిగిందని స్పష్టంచేశారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు ఆయా నియోజక వర్గాల మంత్రులు, ఎంఎల్ఏ లకు సమాచారం అందించి వారి సమన్వయంతో నవంబర్ 25 (మంగళవారం) ఉదయం నుండి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగేలా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్దఎత్తున్న పునరుద్దరించిందని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని అన్నారు. గ్రామ, జిల్లా సమాఖ్యాలను సమన్వయం చేసుకోవాలని. కార్యక్రమానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించాలని, అదేవిధంగా జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పనులు వాటికి కేటాయించిన నిధులను గురించి సమగ్ర నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఇప్పటికే చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నియోజక వర్గాల్లో జరిగిందని, రేపటి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో జిల్లా కలెక్టర్ లు కృషచేయాలని, మంగళవారం నుండి రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలలోని మంత్రులు, ఎంఎల్ఏ లకు సమాచారం అందించి వారిని సమన్వయం చేసుకొని చిత్తశుద్ధితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేలా కలెక్టర్ లు కృషి చేయాలని సూచించారు. తరువాత పి.ఆర్. ఆర్.డి ప్రిన్సిపల్ సెక్రటరి దివ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రూ. 304 కోట్లు ఎస్.ఎస్.జి ఖాతాల్లో జమచేయడం జరిగిందని, నియోజక వర్గాల్లో ప్రత్యేక అధికారులను నియమించి చెక్కులను పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అన్ని నియోజక వర్గాల్లో కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో చెక్కుల పంపిణీ చేయాలని, వెనుకబడిన ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 1,99,644 సంఘ సభ్యులకు ఈ నెల 22 న జిల్లా మంత్రి గారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందని, పంపిణీ ఈ రోజుతో పూర్తవుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో మంత్రి, ఎమ్మెల్సీ, ఎంఎల్ఏ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలను చేపట్టడానికి పూర్తి ఏర్పాట్లు చేసుకుని సంసిద్ధంగా ఉంటామని వివరించారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఆర్వో, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వెట్ ల్యాండ్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట, 24 నవంబర్ (వుదయం ప్రతినిధి)సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెట్ ల్యాండ్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యకతన జరిగింది.సుప్రీం కోర్టు దేశం మొత్తంలో ఉన్న వెట్ ల్యాండ్ సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాల జారీ చేసిందని దీనికి సంబంధించి జిల్లాలో 8 చెరువులు ఎంపిక చేసినట్లు ఆ చెరువుల మొత్తం విస్తీర్ణం డిజిటల్ మ్యాపింగ్, లోతు, వర్షపాతం, చేపల సామర్థ్యం, గ్రౌండ్ వాటర్, చెరువు భూ రికార్డు పరిశీలన, నీటి నాణ్యత అన్ని వివరాలు అటవీ, నీటిపారుదల, మత్స్య శాఖ అధికారులు సమన్వయం అన్ని వివరాలు సేకరించి చెరువును సంరక్షించి పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దాలనీ తెలిపారు. వెట్ ల్యాండ్ ను సంరక్షించడం ఒక సామాజిక బాధ్యత గా మెలగాలనీ, నీరు కలుషితం కాకుండా, ప్రకృతిని కాపాడడం లో అందరూ భాగస్వామ్యం కావాలని అధికారులను ఆదేశించారు. అడవులను నరికివేయకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని అటవీ శాఖల అధికారులను ఆదేశించారు. అంతకుముందు డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో యువత కి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని. టీజీ – ఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా వెరిఫై చెయ్యాలని ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల డిలీట్ చెయ్యాలని తెలిపారు. అలాగే అన్ని పరిశ్రమల్లో కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించాలనీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమ అధికారి గణేష్ రామ్, మత్స్య శాఖ అధికారి మల్లేశం, నీటిపారుదల ఈ ఈ నాగరాజు, డి ఏ ఓ స్వరూప రాణి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలిజి

### వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి



ధర్మపురి నవంబర్ 24(వుదయం విలేకరి): కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాచూడాలని మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ పేర్కొన్నారు. సోమవారం మండ లంలోని నేరేళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొను గోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని సూచించారు.జిల్లా కలెక్టర్,సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల ని మంత్రి తెలిపారు.అలాగే సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పేర్కొన్నారు.రైతులు మిల్లర్లతో మాట్లాడు కోవాలని ఎవరు చెప్పినా అది తగదు. మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే.రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది అని మంత్రి స్పష్టం చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ బాధ్యత మాదే అని మంత్రి రైతులకు హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,ఎఎంసి చైర్మన్ చిలుముల.లావణ్య, కాంగ్రెస్ నాయకులు సంఘనబట్ల.దినేష్,చిలు ముల.లక్ష్మణ్,బాల.గౌడ్,జాజాల.రమేష్,షేర్ల.రాజేశం,రాజారాపు.రాజేశం, పురంశెట్టి.మల్లేశం,పురంశెట్టి.సుధాకర్, సహకార సంఘం సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్

సిద్దిపేట, 24 నవంబర్ (వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 123 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఏ ఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోడపత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




మహబూబ్ నగర్ నవంబర్ 24(వుదయం ప్రతినిధి): జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరపున 10 రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన సదస్సులు సామాజిక భద్రత పథకాలు పై అవగాహనకు రూపొందించిన గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆవిష్కరించారు.వారి సంక్షేమం కోసం క్రింది సామాజిక భద్రతా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రధాన సంక్షేమ పథకాలుప్రమాద మరణ సహాయం 10,00,000, సహజ మరణ సహాయం 2,00,000, వైకల్య సహాయం 5 లక్షల వరకు,పెళ్లి కానుక 30,000 ప్రసూతి సహాయం 30,000, హాస్పిటలైజేషన్ రిలీఫ్ %-% రోజుకు 300 నమోదు లేని కార్మికుల మరణాలకు ప్రత్యేక సహాయం 50,000 వేల రూపాయల ప్రమాద బీమా లను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సామాజిక భద్రతా పథకాల పై అవగాహన సదస్సులు 10 రోజుల పాటు నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు నిర్వహిస్తున్నట్లు ఉప కార్మిక కమిషనర్ ఎన్. చంద్ర శేఖర్ గౌడ్ వెల్లడించారు.ప్రతిరోజు ప్రధానంగా అవగాహన సెషన్లు, మొబైల్ యాప్ డెమోలు, రిజిస్ట్రేషన్, రెన్యువల్ కౌంటర్లు బయోమెట్రిక్ వెరిఫికేషన్,యూనియన్లు, కాంట్రాక్టర్లు, స్థానిక సంస్థలతో సమావేశాలు, నిర్మాణ ప్రాజెక్టుల్లో ఫీల్డ్ సందర్శనలు కార్మికుల ఫిర్యాదుల స్వీకరణ ఉంటుందని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన ఈ 10 రోజుల అవగాహన సదస్సులు, ప్రతి కూలీకి ప్రభుత్వ పథకాలు చేరేలా చేయడమే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధు సూదన్ నాయక్, సహాయ కార్మిక కమీషనర్ ఎండీ. అల్తాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊర్కొండలో మహిళా సంఘాలకు యూనిఫామ్ చీరల పంపిణీ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



ఊర్కొండ న్యూస్ 24వృదయం (ప్రతినిధి): ఊర్కొండ మండలంలోని రైతు వేదికలు నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తున్న యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమంలో నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వయంగా చీరలను పంపిణీ చేస్తూ, మహిళా సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తరువాత మండల పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు 25 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ పథకాలు ఎంతో మంది కుటుంబాల ఆర్థికభారం తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### ♦ సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము



నారాయణపేట టౌన్ నవంబర్ 24(వృదయం ప్రతినిధి): గత శాసనసభ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు విస్మరించందని ఇది ప్రజలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనితనానికి నిదర్శనమని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము ప్రభుత్వాన్ని ఏద్దేవా చేశారు. మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీ నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాకు హాజరై ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఆత్రుతతో నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ రేవంత్ రెడ్డి అనేక హామీలను ఇచ్చాడు. అధికారం లోకి వచ్చిన తరువాత ప్రభుత్వం బడ్జెట్ లేదనే సాకుతో హామీలను తుంగలో తొక్కుతున్నది. ఓడ ఎక్కిన తరువాత ఓడ మల్లన్న ఓడ దిగిన తరువాత బోడ మల్లన్న అన్న సామెతగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు అన్నారు. ముఖ్యంగా రైతులు తమ పంటలను అమ్ముకోడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. గని బ్యాగులు లేక పంటలు కొనుగోలు కేంద్రాలకు ఎలా తరలించాలో ఎలా అమ్ముకోవాలో తోచలేని పరిస్థితులల్లో ఉన్నారు . వరికి బోనస్ ఐదు వందలు ఇస్తామని, రబీ పంట బోనస్ ఇప్పడి వరకు రాలేదు. పత్తిని సీ సీ ఐ కొంటామని చెప్పి అనేక అంక్షలు పెట్టింది. సులువుగా అమ్ముకోవడానికి రానంత ఇబ్బదులు రైతులను పెదుతున్నారు. అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇవ్వడం లేదు. ఇచ్చిన ఇండ్లకు ఉచిత ఇసుక అని చెప్పిన ఎక్కడ అమలు కావడం లేదు. బిల్లులు సకాలంలో రాక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, గృహ లక్ష్మి కింద మహిళకు రెండు వేల ఐదు వందలు ఇస్తామని, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి పన్నెండు వేలు ఇస్తామనీ అన్నారు. వృద్యప్య పెన్షన్ ప్రతిఒక్కరికి రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన ఇలా ఎ ఒక్క హామీ కూడా సక్కగా అమలు చేయడం లేదు. వీళ్ళ చేతగాని తనాన్ని గతప్రభుత్వం పై నెట్టివేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు తక్షణమే ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ ర్యాలీ, ధర్నాకు సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కె. కాశీనాథ్ అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు జయ, బోయిన్ పల్లి రాము, యాదగిరి, బి. నర్సింహా, రామకృష్ణ, డివిజన్ నాయకులు చెన్నారెడ్డి, ప్రశాంత్, నారాయణ, హాజీ, అంజి, జి. వెంకట్రాములు పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యూ సభ్యత్వ నమోదు



బెజ్జూర్, నవంబర్ 24, (వృదయం ప్రతినిధి): కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ డివిజన్ లోని వివిధ ఆశ్రమ పాఠశాల లో టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యూ సంఘ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖా లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం స్థాపించిన సంఘం అది నుండి గిరిజన సంక్షేమ శాఖా ఉద్యోగ ఉపాధ్యాయుల. పక్కానా ముందుండి ఎటువంటి సమస్యలు అయినా పరిష్కారం వచ్చే వరకు పోరాటం చేసేది ఒక్క టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యూ మాత్ర సంగమేనని పేర్కొన్నారు. సంఘం బలోపేతం కోసం కాగజనగర్ మండలం లోని కాగజనగర్ ఆశ్రమపాఠశాల, సిర్పూర్( టీ) మండలం లోని సిర్పూర్ ఆశ్రమ పాఠశాల బాలురు సిర్పూర్ ఆశ్రమ పాఠశాల బాలికలు కౌటాల మండలం లోని మొఘడ్ ధగడ్ ఆశ్రమ పాఠశాల, చింతల్ మానేపల్లి మండలం బాబాపూర్ ఖేతిని, ఆశ్రమ పాఠశాల బెజ్జూర్ మండలం లోని బెజ్జూర్, సల్గుపల్లి, సోమిని ఆశ్రమ పాఠశాల లో సభ్యత్వం నమోదు కార్యక్రమం ఉత్సాహంగా సాగిందన్నారు. ఈసందర్భంగా టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యూ జిల్లా కోశాధికారి కూడ్మేత. అనంత్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు వంద శాతం మాత్ర సంఘం లో సభ్యులు అయి ఉంటారని చెప్పారు. కార్యక్రమం లో టీ ఎస్ టీ డబ్ల్యూ టీ యూ జిల్లా కోశాధికారి కూడ్మేత అనంత్, సంఘం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కుంరం. మాధవరావ్, సభ్యులు చాహకటి శ్యాంరావ్, ఆత్రం పెంటయ్య, జాదవ్ సాగర్, సిడాం. ధర్మయా, ముదభాల. రాజేంద్ర ప్రసాద్, కోర్వేత కన్నయ్య, రాథోడ్. సారిక, జూగనాక, పద్మజ, పోరిశెట్టి. నానాజీ, సిడాం సోమయ్య. పోరిశెట్టి. నాందేవ్, కూడ్మేత. గోవర్ధన్, మడావి, పోచాని, ఆత్రం, శ్యాంరావ్, ఆత్రం. నందరాం, పెంద్రం. భిక్షమైయా, షెడమాకి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ చీరల పంపిణీలో హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

### జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క






నారాయణపేట నవంబర్ 24(వృదయం ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉచితంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుండడంతో ప్రతి ఆడపడుచు సంతోషంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాదు నుంచి ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ములుగు నుంచి మంత్రి సీతక్క, ఇతర ఉన్నతాధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ సంక్షేమ పథకాల అమలు, ఇటీవల చేపట్టిన కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా జరుగుతోందని, చాలామంది మహిళలు చీరల నాణ్యత, డిజైన్ బాగుందని చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు రూ.304 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఆయా నియోజకవర్గాల్లో స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలపై గణాంకాల తో సహా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని, మంగళవారంలోగా పంపిణీ పూర్తి చేయాలన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొనేలా చూడాలన్నారు. అర్హులైన వారికి రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అర్హులైన విద్యార్థులందరికీ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నారాయణపేట లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగుతున్నట్లు చెప్పారు. అలాగే మంగళవారం నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# వృద్ధులకు దుప్పట్లు

### యువత కు వాలీబాల్ కిట్ అందజేసిన ఎస్పీ నితిక పంత్.




ఆసిఫాబాద్, నవంబర్ 24, (వృదయం ప్రతినిధి):కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం జోడేఘాట్ గ్రామపంచాయతి పరిధిలోని కోలంగూడ గ్రామంలో "పోలీసులు మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎస్పీ నితిక పంత్ హాజరై, కొలంగూడ, జోడేఘాట్ గ్రామ వృద్ధులకు 50 దుప్పట్లు పంపిణీ చేశారు. యువత కి వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుమూల, అటవి ప్రాంతాల్లో నివసించే గిరిజనుల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని, గ్రామాలకు తరచూ చేరుకుని ప్రజల సమస్యలను తెలుసుకునే విధంగా పోలీసుల కార్యకలాపాలు కొనసాగిస్తామని తెలిపారు. మత్తుపదార్థాల సమస్యలు మారుమూల గ్రామాల్లో ఎక్కువగా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున గ్రామ పెద్దలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "పోలీసులు మీకోసం" కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి పోలీస్ శాఖ మరింత చేరువయ్యే లక్ష్యంతో, ప్రజల అవసరాల ప్రకారం సేవలు అందిస్తామన్నారు. చిన్న పిల్లలను ఆప్యాయంగా ప్రేమ తో పలకరించారు. గ్రామంలో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే, లేదా ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ , సీఐ వాంకిడి సత్యనారాయణ, ఎస్సై కేరమేరి మధుకర్, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, జడ్జిని కలిసిన ఎస్పీ



ఆసిఫాబాద్, నవంబర్ 24, (వృదయం ప్రతినిధి) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నితిక పంత్ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పాలనాధికారి వెంకటేష్ ధోత్రే , జిల్లా కోర్ట్ లో ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ %ఽ% సెషన్స్ జడ్జి ఎంవీ రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు.

# జోడేఘాట్ ని సందర్శించిన జిల్లా ఎస్పీ నితిక పంత్



ఆసిఫాబాద్, నవంబర్ 24, (వృదయం ప్రతినిధి): కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన నితిక పంత్ సోమవారం రోజు జోడేఘాట్ లోని ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ముందుగా ఎస్పీ , ఎఎస్పీ లకు ఆదివాసీ పెద్దలు పూల మొక్కలు అందించి, తలపాగా చుట్టి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి నాయకులు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఆతర్వాత కొమురం భీమ్ మ్యూజియాన్ని సందర్శించి , గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత మారుమూల గిరిజన ప్రజలకు కూడా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తామని అక్కడి పటేల్స్, ప్రజలతో తో అన్నారు. అనంతరం ఆదివాసీ పెద్దలు ఎస్పీ ని సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ ఏ.ఎస్.పి చిత్తరంజన్ , వాంకిడి సీఐ సత్యనారాయణ, కేరమేరి ఎస్.ఐ మధుకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### ములుగు జిల్లా లో భారీ బహిరంగ ర్యాలీ కరపత్రాలు ఆవిష్కరణ.. భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు..



వెంకటాపురం నవంబర్24 (వృదయం ప్రతినిది): నవంబర్ 26 భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ ర్యాలీని సభను జయప్రదం చేయాలని, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు తిప్పిన పల్లి రాంబాబు, వేల్పుల రామ్ కుమార్ పిలుపునివ్వడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలో దళిత మహిళపై జరిగిన అత్యాచారాన్ని ఖండించకుండా అరెస్టులు చేయకుండా హత్యాచారం చేసిన అతనికి పూలమాల తో సత్కరించడం రాజ్యాంగాన్ని హేళన చేయడం కదా అని విమర్శించారు. సుప్రీం కోర్ట్ సి జే గవాయి పై బూటు తో జరిగిన దాడి రాజ్యాంగ ఉల్లంఘన కదా అని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని తెలియజేశారు. రాజ్యాంగాన్ని. రక్షించుకోవాల్సిన. బాధ్యత యావత్ భారత దేశ ప్రజలందరి పైనవుందని, నవంబర్ 26 భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ రోజున ములుగు జిల్లాలో జరిగే. భారీ బహిరంగ ర్యాలీని పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో మాదిగ జాగృతి జిల్లా నాయకులు వేల్పుల రామ్ కుమార్, తిప్పనపల్లి రాంబాబు, వేల్పుల. వినోద్, చిరంజీవి, బట్ట ఏసు, గావిడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి

### ప్రభుత్వ ఉపాధ్యాయులను కాపాడాలి : యుటిఎఫ్



అన్నపురెడ్డిపల్లి నవంబర్ 24: (వృదయం ప్రతినిధి ): ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థులు శాతం తగ్గిపోతుంది అని చాల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూతబడతున్నాయి అని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్య ఏవిధంగా వుంది అని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2010 సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన వారందరినీ మళ్ళీ టెట్ రాయాలి అనడం దురదృష్టకరం అని ఎంతో మంది పేద విద్యార్థులను ఎవరెస్ట్ శిఖారలు ఎక్కించిన ఘనత అప్పటి ఉపాధ్యాయులుదే అని అంతేకాకుండా ఎంతో మంది డాక్టర్లను, శాస్త్రవేత్తలను సాంకేతిక పరిజ్ఞానం లేనప్పుడే నాణ్యమైన విద్యను అందించి గొప్ప గొప్ప వారిని దేశానికి అందించారు. కానీ ఎన్నో సంవత్సరాలు అనుభవం వున్న వారిని ఇప్పుడు టెట్ రాయాలి అని అనడం సరైన పద్ధతి కాదని వెంటనే 2010 సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయ అర్హత సాధించిన వారికి టెట్ మినహాయింపు ఇవ్వాల్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు కు ఎన్నో సమస్యలు వున్నాయి అని ఎంతో మంది పదవి విరమణ చేసి వారికి రావాల్సిన బెనిఫిట్స్ ఇంత వరకు రాలేదు అని అన్నారు. జీవో 317 వల్ల నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రవేటు పాఠశాలల్లో కనిష అర్హత లేని వారితో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ లక్షలు రూపాయలు వసూళు చేస్తున్నారు అని అలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం, అర్హతతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె. గంగాధర్ రావు, మండల కార్యదర్శి బి. వీరు మండల ఉపాధ్యక్షులు రమాదేవి సభ్యులు విజయకుమారి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు..

# గంజాయి సాగు చేసిన నిందితుడికి జైలు శిక్ష

### జిల్లా ఎస్పీ నితిక పంత్.

ఆసిఫాబాద్, నవంబర్ 24, (వృదయం ప్రతినిధి) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కలు సాగు చేసిన కేసులో నిందితుడు బోలె పాండురంగ్ కు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.పీ. రమేష్ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఎస్పీ వివరాల ప్రకారం, 18-10-2023న జైనూర్ ఎస్ఐ సందీప్కు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు భూసి మెట్ట గ్రామంలోని పత్తి పంటలో నిషేధిత గంజాయి మొక్కలను సాగు చేస్తున్న బోలె పాండురంగ్, పత్తి పంట లో తనిఖీ నిర్వహించగా, మొత్తం 50 గంజాయి మొక్కలు బయటపడ్డాయి. దీనిపై కేసు నమోదు చేసిన ఎఎస్ఐ రాథోడ్ ఉమేష్, తర్వాత దర్యాప్తు చేపట్టిన రెండవ ఐఓ జీ. మల్లేష్ ( జైనూర్ సిఐ), మూడవ ఐఓ కే. అంజయ్య (జైనూర్ సిఐ) విచారణ కొనసాగించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్ రావు, తమ వాదనలు వినిపించగా, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ సాక్షాదారాల సహకారం ద్వారా నిందితుడికి శిక్షపడేలా కీలక పాత్ర పోషించారు.



నిందితుడికి శిక్ష ఖరారయ్యేలా కృషి చేసిన ప్రస్తుత ఎస్సై జి. రవికుమార్, ప్రస్తుత సిఐ రమేష్, ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ అలాగే కోర్ట్ లైజనింగ్ అధికారులను జిల్లా ఎస్పీ నితిక పంత్ అభినందించారు.

## జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ లో జరిగిన జగిత్యాల జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ 2025-27 నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలని భారత దేశ సమైక్యతకు అన్ని మతాల వర్గాల ప్రజల కృషి చేయాలన్నారు అన్ని ధర్మాలలో చెప్పే నీతి మానవసేవే మాధవసేవ అనే విషయాన్ని గుర్తు ఎరగాలి సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు పాస్టర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) మరాఠీ మహా సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎం రామచంద్రారావు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరాఠీ మహా సంఘ్ ఆర్గనైజర్ మనోజ్ మొగలది. గోల్కొండ బిజెపి అధ్యక్షులు టి ఉమామహేంద్ర. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణరావు గుప్తా తదితరులు పాల్గొన్నారు

## నిరాదరిస్తున్న కన్న కొడుకు...



జగిత్యాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముక్కట్రావ్ పేట గ్రామానికి చెందిన ఇండ్ల లచ్చయ్య అనే వృద్ధుడు కన్న కొడుకు రాజేందర్ కన్న తల్లి క్యాన్సర్ తో బాధపడుతున్న వైద్యం చేయించడం లేదని కన్న తల్లిదండ్రులను పోషించడం లేదని జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆ తండ్రి విలేఖరులకు తన గోడు విన్నిస్తూ రోధించారు తన స్వార్జిత వ్యవసాయ భూమి ఒక ఎకరం 25 గుంటలు బలవంతంగా కొడుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని తాము నివాసం ఉంటున్న ఇంటిని తన కోడలు రమ అక్రమంగా తన పేరిట గ్రామ పంచాయతీ లో చేసుకొని ఇంటి నుంచి వెళ్లి పోవాలని వేధింపులకు గురి చేస్తున్నారని తన భార్య క్యాన్సర్ చికిత్స కోసం తన పేరిట మిగిలిన 12 గుంటల భూమిని సైతం అమ్మనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా ఆ వృద్ధుని కొడుకు కోడలు పై వయోవృద్ధుల రక్షణ పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ అధికారి పి.సీ హన్మంత్ రెడ్డి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

## మల్లనపేట జాతరకి వచ్చే భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి...

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**





జగిత్యాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు నవంబర్ 26 తేదీ నుండి డిసెంబర్ 17 వ తేదీ వరకు జరుగు జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏలాంటి నేరాలకు తావులేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు ఆలయ పరిసరాల్లో క్యూలైన్లలో వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు ఈ సందర్భంగా శ్రీమల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎస్పీ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో పాటు డిఎస్పి రఘు చందర్ ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి ఎస్ఐ కిషన్ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి...

**పలు సమస్యలపై వినతులు స్వీకరణ...**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 57**

జగిత్యాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ లు ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 25 11 2025 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బిఎస్ లత బి రాజగౌడ్ కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం...

- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం...
- రైతుల ప్రయోజనం కోసమే 220 సబ్ స్టేషన్ ఏర్పాటు...
- సబ్ స్టేషన్ పై రాజకీయాలు మానుకోవాలి...
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కథలాపూర్ మండలంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ
- మండల సమాఖ్య బిల్డింగ్ పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కథలాపూర్ మండల కేంద్రంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం

కోరుట్ల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం అని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు కథలాపూర్ మండల కేంద్రంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు అనంతరం కథలాపూర్ మండల శ్రీ శక్తి (మండల సమైక్య) సంఘాన్ని సందర్శించారు వాటి మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పూర్తికథలాపూర్ మేడిపల్లి భీమారం మండలం వర ప్రదాయని కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ కోసం ప్రతి నెల 22 వ తేదీన ప్రాజెక్ట్ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు ప్రజా ఆశీర్వాదం వల్ల ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో 367 కోట్లు కేటాయించి ప్రాజెక్ట్ పనులు ప్రారంభం చేయడం జరిగిందన్నారు కథలాపూర్ మండల పరిధిలో ముందు చూపుతో రైతుల ప్రయోజనం కోసం ఆలోచించి 220 సబ్ స్టేషన్ కథలాపూర్ మండలానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 220 మూడవ సబ్ స్టేషన్ కథలాపూర్ మండలంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు కొందరు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు సబ్ స్టేషన్ పై రాజకీయం చేస్తున్నారని రేడియేషన్ సబ్ స్టేషన్ లో రాదని అభివృద్ధిని అడ్డుకోవడం మనుకోవాలని సూచించారుఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల అభ్యున్నతికి కృషికథలాపూర్ మండలం పరిధిలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు కథలాపూర్ మండల సమాఖ్యకు ఆర్టీసీ బస్సు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు మండల పరిధిలోని 366 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ ద్వారా 40 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18 నుండి 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు 60 ఏండ్ల వయసు పై బడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు సంఘాల్లోని మహిళలకు రుణ బీమా ప్రమాద బీమా అమలు చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు







# మహిళల సర్వతోముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**కోరుట్ల మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం...**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**









కోరుట్ల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) మహిళల సర్వతోముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఎస్సీ ఎస్టి వయోవృద్ధుల వికలాంగుల ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్ లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జిల్లా వివిధ శాఖల అధికారులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు రైస్ మిల్లులు సోలార్ ప్లాంట్లు క్యాంటీన్లు పెట్రోల్ బంకుల ఏర్పాటు బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందన్నారు ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలని కోరారు అదేవిధంగా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోని ప్రతి మహిళా ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమం ను అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా చూడాలని అలాగే సోమవారం చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలనీ పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను ఫోటో ను మొబైల్ ఆప్ లో పొందుపర్చాలని తెలిపారు తదనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి డిఆర్డీవో రఘువరన్ ఎమ్మార్వో కృష్ణ చైతన్య ఎంపిడివో రామకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు మండల గ్రామ సమాఖ్య మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆచరించకుంటే కటకటాలే...

- ఆస్తులు వెనక్కి తీసుకునే అవకాశం...
- వయోవృద్ధులకు వేధింపుల నుంచి రక్షణ...
- అవగాహన కల్పిస్తున్న సీనియర్ సిటిజన్ అసోసియేషన్...
- ఉమ్మడి జిల్లాలో 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులు...



జగిత్యాల నవంబర్ 23 (వృదయం ప్రతినిధి) ప్రతిరోజు పలువురు వృద్ధులు తమను కన్న కొడుకులు కూతుళ్లు కోడళ్ళు నిరాధారణకు గురి చేస్తున్నారని పోషించడం లేదని తమ భూములను బలవంతంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటూ ఆ తర్వాత తమను ఇంట్లో నుంచి గెంటి వేస్తున్నారని జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ద్వారా కలెక్టర్లు డివిజన్లోని ఆర్డిఓ లకు ఫిర్యాదులు చేస్తున్నారు ఉమ్మడి జిల్లాలో 60 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లు కరీంనగర్ 1,88,465 జగిత్యాలలో 1,20,227 పెద్దపల్లిలో 1, 06,938 రాజన్న సిరిసిల్ల జిల్లా 79,327 భారత ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టంలో తీసుకువచ్చింది ఈ చట్టం ప్రకారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు తల్లిదండ్రులను నిరాధారణకు గురి చేసిన వారిని ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో విచారించి భృతి ఇప్పించాలి తల్లిదండ్రుల నుంచి బలవంతంగా కానీ మాయమాటలు చెప్పి వారి పిల్లలు భూములను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఆ తల్లిదండ్రులు తమ భూములను తీసుకొని కూడా తమను నిరాదరిస్తున్నారని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తే ఆ రిజిస్ట్రేషన్లు క్యాన్సల్ చేసి కన్నవారిని నిరాదరిస్తే అధికారులైన ఆర్డీవోలకు మూడు నెలల జైలు శిక్ష జరిమానా విధించే వీలుంది సీనియర్ సిటిజన్ సమస్యల పరిష్కారానికి సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు కేంద్ర ప్రభుత్వం 2019లో వయోవృద్ధుల చట్టంలో చేసిన సవరణలు పార్లమెంటు సమావేశాల్లో పెట్టి ఆమోదింప చేయాలని మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారావు ఆధ్వర్యంలో కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం

## మిల్లర్లు ధాన్యం త్వరితగతిన దిగుమతి చేసుకోవాలి...

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**



జగిత్యాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) సోమవారం గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలోని గట్కేసర్ ఇండస్ట్రీస్ ఎండపెల్లి మండలంలోని దుర్గా మాత రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం లారీలను ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకునేలా హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని మిల్లర్లకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత సూచించారు ఈ తనిఖీలో డిసిఎస్వో జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చేన్నమనేని వికాస్ రావు










కోరుట్ల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) కథలాపూర్ మండలంలోని కథలాపూర్ ఇప్పపల్లి పోతారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథ పూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల మాజీ అధ్యక్షులు కంటె సత్యనారాయణ నాయకులు గాంధారి శ్రీనివాస్ కాసోజు ప్రతాప్ బద్రి సత్యం కళ్యాణ ప్రసాద్ మహేష్ యాగండ్ల మధు జలంధర్ పాలెపు నరేష్ సునీల్ అంజయ్య రాజం శివ ప్రణీత్ రాజేష్ నవీన్ శ్రీను భారతీయ జనతా పార్టీ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 4 లక్షల 50 వేల రూపాయల ఎన్ఓసి అందజేత...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ బుక్క వాడకు చెందిన వావిలాల లక్ష్మి కడుపులో ట్యూమర్ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేని విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సహాయ ద్వారా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 4 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సోమవారం లక్ష్మి కుటుంబ సభ్యులకు జగిత్యాలలో అందజేసిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా లక్ష్మి కుటుంబ సభ్యులు ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ...

**మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చేరడం పంతులు కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇంద్ర మహిళా శక్తి చీరల పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇంద్ర మహిళ శక్తి చర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోటి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు .

# వృద్ధులకు ఉపశమనం...

**బోధనాసుపత్రుల్లో జెరియాట్రిక్ వార్డులు...**

జగిత్యాల నవంబర్ 23 (వృదయం ప్రతినిధి) సీనియర్ సిటిజెన్లకు (వృద్ధులకు) ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది సర్కార్ దవాఖానాల్లో సరైన సదుపాయాలు లేకపోవడంతో వృద్ధులు చికిత్స కు పట్టణాలకు లేదంటే ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ఆర్థిక శారీరక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ నేపథ్యంలో వారికి అన్ని రకాల వ్యాధులకు అత్యాధునిక సేవలు ఒకే చోట అందించేలా రాష్ట్రంలోని 34 ప్రభుత్వ భోదనాసుపత్రుల్లో ఆసుపత్రుల్లో జెరియాట్రిక్ (వయోధి కులకు చికిత్స) వార్డులు ఏర్పాటు చేశారు. ఈ జెరియాట్రిక్ వార్డుల్లో జనరల్ మెడిసిన్ సర్జరీ నేత్ర చెవి ముక్కు గొంతు మానసిక నరాలకు సంబంధించిన దీర్ఘ కాలిక వ్యాధులకు ఇన్ పేషంట్లుగా చికిత్స అందించనున్నారు ఇప్పటి వరకు రాష్ట్రంలోని సర్కార్ దవాఖానాల్లలో జెరియాట్రిక్ వార్డులు లేవు ఈ సమస్యలను వయోధుకుల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 2016 లో ఏర్పాటైన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు స్పందించిన ప్రభుత్వం 20 పడకల చొప్పున జెరియాట్రిక్ వార్డులు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో జగిత్యాల కరీంనగర్ సిరిసిల్ల గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేశారు ఇకపై వయోధికులకు వివిధ వ్యాధులకు ఆయా వార్డుల్లో చేర్చుకొని ప్రత్యేక వైద్య నిపుణులు సేవలు అందిస్తారువృద్ధులకు ఉపశమనంలిహరి అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లాలివయోధికులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని మా రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కోరిన మేరకు స్పందించి రాష్ట్రంలోని 34 భోదనాసుపత్రుల్లో వయోధికుల చికిత్స వార్డులు ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు రాజీవ్ ఆరోగ్య ట్రస్ట్ ద్వారా ఒక్కొక్క భోదనాసుపత్రికి 10లక్షల రూపాయలు కేటాయిస్తారు ట్రస్ట్ నిధుల విడుదల లో జాప్యం నెలకొంటే జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలిని కోరుతున్నాం

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చేన్నమనేని వికాస్ రావు

కోరుట్ల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) కథలాపూర్ మండలంలోని కథలాపూర్ ఇప్పపల్లి పోతారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథ పూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల మాజీ అధ్యక్షులు కంటె సత్యనారాయణ నాయకులు గాంధారి శ్రీనివాస్ కాసోజు ప్రతాప్ బద్రి సత్యం కళ్యాణ ప్రసాద్ మహేష్ యాగండ్ల మధు జలంధర్ పాలెపు నరేష్ సునీల్ అంజయ్య రాజం శివ ప్రణీత్ రాజేష్ నవీన్ శ్రీను భారతీయ జనతా పార్టీ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు







## జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి విచ్చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎస్ఐ చర్చిలో అందించిన వైద్య సేవలు మరువలేనివన్నారు చర్చి నుండి కమ్యూనిటీ హాల్ వరకు సిసి రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని క్రిస్టియన్ సర్టిఫికెట్ బిసి ఈ విషయంలో సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సివిల్స్ కోచింగ్ విషయంలో సైతం క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తానని మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలని సూచించారు భారత దేశ సమైక్యత కు అన్ని మతాల వర్గాల ప్రజలు కృషి చేయాలని నియోజకవర్గంలో అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగిందని కుల మతాలతో రాజకీయాలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు అన్ని ధర్మాలలో చెప్పే నీతి మానవ సేవే మాధవ సేవ అనేది గుర్తెరిగి పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కూతురు రాజేష్ అధ్యక్షులు జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రెవ డాక్టర్ ఆర్ జీవ రత్నం ప్రధాన కార్యదర్శి పాస్టర్ సిల్వన్ ముఖ్య సలహాదారులు బ్రదర్ సతీష్ సలహాదారులు దయానంద్ బిన్నీ ప్రభు చరణ్ విఘ్నేష్ జాకరయ్య సునంద మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 25 న మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ...

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**వడ్డీ లేని రుణాల పథకం క్రింద మహిళా సంఘాలకు 304 కోట్లు విడుదల...**

**ఇందిరమ్మ చీరల పంపిణీ వడ్డీ లేని రుణాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం**






జగిత్యాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) నవంబర్ 25 న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డి లేని రుణాల పంపిణీ చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ వడ్డి లేని రుణాలపై సీఎస్ కే రామ కృష్ణా రావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని మహిళలు చీరల యొక్క రంగు నాణ్యతల పట్ల సంతోషం వెలిబుచ్చారు తక్కువ సమయంలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేర్చి అర్హులైన మహిళలకు చీరల పంపిణీ చేస్తున్న కలెక్టర్లకు డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు రెండు సార్లు పంపిణీ చేశామన్నారు మూడో విడతగా3,57,098 మహిళా సంఘాలకు 304.17 కోట్లు నేడు విడుదల చేశామని రేపు నవంబర్ 25న ప్రతి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా మంత్రికి శాసనసభ్యులకు సమాచారం అందించి ఆహ్వానించాలని కలెక్టర్లను కోరారు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల మహిళా సమాఖ్యలను గ్రామ మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని కోరారు వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలన్నారు అనంతరం పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ చీరల కార్యక్రమం పట్ల మహిళలు సంతోషంగా ఉన్నారని ప్రతి చోట మహిళల నుండి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి అపూర్వ స్పందన వస్తుందని తెలిపారు.

## సామాజిక అవగాహన బాధ్యతలకు సంబంధించి అవగాహన సదస్సు...





కోరుట్ల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం జగిత్యాల సఖి కేంద్రం నిర్వాహకురాలు కే లావణ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సామాజిక అవగాహన బాధ్యతకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా నేటి కాలంలో విద్యార్థులు ఎటువంటి విషయాలపై దృష్టి పెట్టాలో వివరిస్తూ సఖి కేంద్రం యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 181 సూచిస్తూ దాని పనితీరును వివరించారు యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని మత్తు పదార్థాల వాడకం ద్వారా యువత తమ యొక్క బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచిస్తూ స్త్రీ శిశు సంక్షేమానికి సంబంధించిన రాజ్యాంగపరమైన విషయాలు బాలికలు మహిళలపై జరుగుతున్న హింసాయుత చర్యల పైన అవగాహన కల్పిస్తూ విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉండాలని సూచించారు అదేవిధంగా యువత సామాజిక మాధ్యమాలను ఉపయోగించే విధానంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కే అచ్యుత రాజ్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్లలో చెస్ అభివృద్ధికి మరో పెద్ద అడుగు!



కోరుట్ల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అభ్యర్థన మేరకు చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ ద్వారా కోరుట్ల లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత చెస్ బోర్డుల పంపిణీ కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు సెల్ఫోన్కు అలవాటు కాకుండా చెస్ ఆట ద్వారా మానసిక అభివృద్ధి ఏకాగ్రత పెంపొందాలని పేర్కొన్నారు చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సహకారంతో కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి 15 మంది విద్యార్థులకు ఒక చెస్ బోర్డు అందేలా కార్యక్రమాన్ని చేపట్టారు సోమవారం 250 చెస్ బోర్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ కోదాటి సుధీర్ మయిరెడ్డి రవి చెస్ నెట్వర్క్ సభ్యులందరికీ ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చి మద్దతు ఇచ్చినందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు గ్రామాల్లో ఉన్న యువతి యువకులు చెస్ ద్వారా మానసిక దృఢత్వం విశ్లేషణాత్మక ఆలోచనశక్తి పెంపొందించుకునేందుకు చెస్ బోర్డులు మరింతగా అందేలా కృషి చేస్తానని తెలిపారు కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

## ఆర్టీసీ బస్సు డ్రైవర్ చర్యలు తీసుకోండి...

**పోలీసులకు ఫిర్యాదు చేసిన నల్ల రాజు రెడ్డి**




జగిత్యాల నవంబర్ 24 (వృదయం ప్రతినిధి) నిజామాబాద్ డిపో రెండు కు చెందిన ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు నెంబర్ టిజి 16 టి 2132 డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మల్యాల పోలీస్ స్టేషన్ లో నల్ల రాజిరెడ్డి ఫిర్యాదు చేశారు నల్ల రాజిరెడ్డి రామంతపూర్ హైదరాబాద్ కు చెందిన వ్యక్తి ప్రయాణ నిమిత్తం జగిత్యాల వెళుతుండగా కొండగట్టు మల్యాల మధ్య ఆర్టీసీ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ మరో ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న నల్ల రాజిరెడ్డి కారు ముందుకు వచ్చాడు నల్ల రాజిరెడ్డి జాగ్రత్త పడటంతో పెను ప్రమాదం తప్పింది అసలు ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగితే దానికి ఎవరు బాధ్యులని నల్ల రాజిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు నల్ల రాజిరెడ్డి డ్రైవర్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు నల్ల రాజిరెడ్డి తెలిపారు